ఈ మనుషులు ఇంతే!

వక్కంతం సూర్యనారాయణ రావ్

మెదడుని కప్పిన నిద్రపొరలు ఒక్కసారిగా తెగిపోయాయి. ఉలిక్కిపడి మేలుకున్నాను. పెళ్ళయ్యాక ప్రతీ ఉదయం ఇలా ఉలిక్కిపడి మేలుకోడం, లేదా, మేలుకుని ఉలిక్కిపడ్డం అలవాటై పోయింది ......

గరిట తగిలిన ఖాళీ కంచుపాత్రలా, నా 'ఇంటిదీపం' కంఠం మోగుతోంది ...

"ఏమిటిది? పాలా? తెల్లనీళ్ళా? ఇలా అయితే లాభం లేదు. వేరే వాణ్ని ఏర్పాటు చేసేసుకుంటాను!"

"మా గోవమ్మ తోడు .. నీళ్ళు కలపలేదండమ్మగోరూ!" పాలతను, మెల్లిగా అంటున్నాడు.

"ఒట్టుకూడా జాగర్తగా పెట్టుకుంటున్నావ్! నీళ్ళు కలపలేదేమో... నీళ్ళలోకి పాలే కలిపావేమో!" 'అమ్మగోరు' చురక అందించింది.

"అలాగనకండమ్మగోరూ! పిల్లాపాపా లేనోళ్ళం. బిక్కు బిక్కుమంటూ కొంపలో ఆడదీ నేనూ .. నీళ్లు కలిపి సంపాయించి ఎవురికి బెట్టిపోవాలండి! ఈ 'అముర్తం' తోడండమ్మగారూ .. పొదుగు కడిగి, తుండుగుడ్డతో తుడిచేసి మరీ పితికానండి!" పాలతను ... పాపం ...

"సర్లే! రెండేళ్ళుగా ఈ ఒట్లతోనే నెట్టు కొచ్చేస్తున్నావ్! ఈ నెలాఖరు దాకా చూస్తాను .. తరువాత .. నీ ఇష్టం .. " 'అమ్మగోరు' ... 'కంచుకుండ' పగలేసి మరీ ... తలుపు మూసుకుంది. చలిని దూరంగా వుంచుతూ, అమ్మగోరి కంఠాన్ని దూరంగా వుంచడంలో వోడిపోయిన రగ్గుని మొహంమీంచీ కిందికి జరిపాను. అలవాటు ప్రకారం, అప్రయత్నంగా పక్కకి చూశాను. పక్కన 'పిల్ల' లేదు. నా తల్లి బజ్జుంది. నిద్రలేచేసరికి, తెరిచిన కళ్ళని మొట్టమొదట తన మొహం కనిపించాలని మొత్తుకున్నా లాభం లేకపోయింది. అత్తారింట్లో ఉన్నంత కాలం అర్ధాంగి, ఎంత ఆలస్యంగా కళ్ళు తెరిచినా, - తన మొహం చూసే అదృష్టాన్ని ప్రసాదించింది. ఉద్యోగం దొరికి వేరే ఊళ్లో, ఈ ఇంట్లో కాపరం ప్రారంభించాక, తెల్లారకముందే లేచిపోతోంది. ఎంతైనా ఇది తన ఇల్లు; తన సంసారం. అది .. అత్తారిల్లు! ఇక్కడ ఎంత ఆలస్యంగా మంచం దిగినా తనని అడిగే వాళ్ళు లేరు. అక్కడ ... నిట్టూరుస్తూ, నవ్వుకుంటూ పక్కకి తిరిగాను. ఆడాళ్ళు అంత సులభంగా అర్థం కారు!

ఉత్పల వెల్లకిలా పఢుకుంది. తెల్లగా గడ్డకట్టుకుపోయిన మంచుమీదికి వాలిన గులాబీ పువ్వులా తెల్లదుప్పటిమీద చిన్నారి మొహం. గుండ్రటి మొహం మీద కేంద్రీకరించిన స్వచ్ఛమైన అందాన్ని ప్రత్యేకించి చూపించటానికి పెట్టిన హద్దుల్లా, ఫ్రేములా, రెండువైపులా పైకి సాగిన బుల్లిచేతులు. సగం మాత్రం విచ్చుకున్న మొగ్గల్లా చిన్నారి పిడికిళ్ళు.

నా చూపులు వాత్సల్య కిరణాల్లా కిందికి పాకాయి. గౌను పైకి ఎగబాకింది. తృప్తిగా, వెచ్చగా, నిండుగా పాలు నింపుకున్న బొజ్జ.రబ్బరు బొమ్మ కాళ్ళు. చిన్నిపాదాలు దుప్పటిని కిందికి తోసేశాయి .. ఎప్పుడో .. నిద్రలో. నా చెయ్యి ప్రేమ బరువుతో కదిలింది. కదలిక తెలీకుండా దుప్పటిని బుజ్జి బొజ్జమీదికి జరిపింది. నాకళ్లు మళ్ళా పైకి కదిలాయి.

బూరెల్లా పొంగిన పాలబుగ్గలు.. ఉత్పల చిన్ని నోరు కొద్దిగా తెరుచుకుంది. పెదవులుకదిలాయి.మూసుకున్నకళ్ల చివర్లలో గీతలు పడ్డాయి. ఆ మొహంలో ఏడుపు మౌనంగా కనిపిస్తోంది. అమ్మో .. నాతల్లి నిద్రలోకి ఏ బూచాడొచ్చాడో! క్షణంలో ఆ మొహంలోని భయం మాయమైంది. చిగురు పెదాలు కొత్తరకంగా కదిలి నవ్వుని సృష్టించాయి.

ఆవేశంతో ముందుకి వంగాను. బంగారు బుగ్గల్ని పెదాలతో తాకి తేలిగ్గా ముద్దెట్టుకున్నాను. ఆ తేలిక ముద్దులో ఆవేశం ఎంత బరువుగా వుంది! ఉత్పల మొహంఒక్కసారిగగుర్పొడిచినట్టు చలించింది. మీసాలు గుచ్చుకుని గిలిగింతలు .. పాపం ... దూరంగా జరిగి తలగడని ఆశ్రయించాను. ఉత్పల ఎంతమంచిదో ... 'ఛీ పాచి మొహం!' అనలేదు వాళ్లమ్మలాగా!

కాఫీ ఇంకా అయినట్టు లేదు ... కళ్ళు మూసుకున్నాను. పక్కన పడుకున్న ఉత్పల మొహం తటాలున నా మూసిన కళ్లముందు ప్రత్యక్షమైంది ... ఉత్పల తప్ప టడుగులు వేస్తోంది ... ఉత్పల పచ్చగడ్డిమీద లేగలా పరుగెడుతోంది ... ఉత్పల ... సైకిల్ మీద వయ్యారంగా కూచుంది. తలతిప్పి నావైపు చూస్తోంది., ఏదో పాత సినిమాలో షర్మిలా ఠాగోర్ కళ్ళతో నాన్నా టాటా అంటోంది ... సైకిల్ రివ్వున పోతోంది ... ఉత్పల గోడవారగా కూచుంది ... పరికిణీ ... ఓణీ ... కాలేజీ లేదామ్మా? అడుగుతున్నాను.ఉత్పలతలెత్తి మౌనంగా చూసింది. ఎందుకు నా తల్లి మొహంలోకి రక్తం కెంపుల్లా ఎగబాకింది. తల వంచుకుంది. కాలేజీ ఎగ్గొట్టి మూలకూచుందెందుకు?

సువర్ణికా, అమ్మాయి కాలేజీకెళ్ళ లేదు ..ఎందుకు?అర్ధాంగిని అడుగుతున్నాను. కొత్తగా నవ్వుతోంది. 'మీ అమ్మాయి ఆడదయ్యింది' .. గుసగుసగా .. "తెలీదుగా .. కంగారుపడిపోయి .. ఏడుస్తూ వచ్చేసింది ." నాలో ఆశ్చర్యం. ఆశ్చర్యం ఆనందంగా మారింది. ఆనందం నవ్వుగా ఎదిగింది.

"ఏమిటి తెగ నవ్వేస్తున్నారు? కలలో ఎవతేనా గిలిగింతలు పెట్టిందా?"

తటాలున కళ్లు తెరిచాను. శ్రీమతి రెండుచేతుల్లో రెండు కాఫీ లోటాలు. పక్కకి చూశాను. ఉత్పల ... చిన్నారి ఉత్పల కలని కల్లగా మార్చే కఠిన సత్యంలా ఇంకా అలాగే బజ్జునే వుంది. నవ్వుకుంటూ లేచాను. రగ్గుని తోసేస్తూ పద్మాసనం వేసుకున్నాను. మెత్తటి తలగడని వొళ్లో పెట్టుకుని రెండు మోచేతులూ ఆన్చుకున్నాను.

"ఉత్పల పరికిణీ, వోణీ వేసుకుని, పెద్దమనిషయింది .. కలలో!" నవ్వుతూ,- పదినిమిషాల కలలో దూసుకెళ్ళిన పదిహేనేళ్ల భవిష్యత్తుని, వరసగా చెప్పాను. "అమ్మాయి పెద్దయింది.నువ్వు మాత్రం అలాగే ఉన్నావ్! ఆ కొలత ప్రకారం వయసు ముదర్లేదు!"

సువర్ణిక అర్థవంతంగా నవ్వింది. అర్థవంతంగా నవ్వడం ఆడవాళ్ళకే తెలుసా? "కూతురు ఎదగాల్సిందే. పెళ్లాం మాత్రం పర్మనెంటుగా పెళ్లికూతురి ఈడులోనే వుండిపోవాలి, కలల్లో కూడా! మగబుద్ధే అంత! ఊ .. చల్లారిపోతుంది; కానివ్వండి!"

పొగలు చిమ్ముతున్న కాఫీ కప్పు అందుకున్నాను. ఆవిరి కమ్మగా నోరూరి స్తోంది. చప్పరిస్తూ లొట్టవేశాను. కాఫీ అమృతం లావుంది. అమృతాన్ని 'అముర్తం'

అన్న పాలవాడు గుర్తొచ్చాడు.

"కాఫీ బ్రహ్మాండంగా వుంది. నీళ్ళ పాలు ఎక్కువగా వున్న పాలతో కాఫీ ఇంత కమ్మగా తయారు కాదు కదూ?"

"మరే!" సువర్ణిక లోటా అంచు మీంచీ చూస్తూ అంది.

"మరి, పాపం, పాలు నీళ్ళగా వున్నా యంటూ పాలవాణ్ణి గానుగాడేశావ్!"

"అలా అనాల్లెండి. లేకపోతే ..."

"అది కాదు, సువ్వీ ...."

"సువ్వీ, రోకలి పోటూ! ఏమిటా పేరు? నాలగక్షరాలూ శుభ్రంగా పలకలేరూ! ఎన్ని లక్షల సార్లు చెప్పాలి?" సువర్ణిక హుంకరించింది.

"సారీ ...అదికాదు సువర్ణికా, చిక్కటి

ఈ మనుషులు ఇంతే!

పాలు సప్లై చేసినప్పుడు మెచ్చుకోవాలి. నీళ్ళు కలిపినప్పుడు మాత్రం ... "

"మీకు తెలీదు లెండి!" సువర్ణిక అడ్డుతగిలింది."ఇవాళపొగిడితే,రేపు నీళ్ళపాలే, మనపాలు! మనుషుల తత్వం మీకర్థంకాదు లెండి. అలా అంటూంటేగానీ, మనలాంటి వాళ్ళకి మంచిసరుకు దొరకదు!"

సువర్ణిక విశ్లేషణ నన్ను ఆశ్చర్యంలో పడేసింది. అంతేనా?

"నాకలా అనిపించడంలేదు. గట్టి పాలుపోసినప్పుడు నిజంచెప్తూ మెచ్చుకుంటే అతను సంతోషిస్తాడు. తరవాత గట్టిపాలే పోస్తూ ఉంటాడు. మంచిపని చేసినప్పుడు మనిషిని మెచ్చుకోవాలి. అదీ సైకాలజీ .. మన పాలవాడు... "

"రేపొస్తాడు. మెచ్చుకుని, సన్మానం చేయండి. ఎల్లుండి కాఫీతాగి నన్ను తిట్టిపోస్తారు! కాఫీ కాచడం సరిగా నేర్పించ లేదని మా అమ్మను తిడ్తారు!" సువర్ణిక విసురుగా లేచి, లోటాకోసం చెయ్యిచాచింది.

"ఏమిటో నీ వాదన! ఈ ఆర్గ్యుమెంట్ ... పోనీ అనాలిసిస్ వింటే, ఫ్రాయిడ్‌కి మతిపోతుంది!" నవ్వుతూ లోటా అందించాను.

"సంతోషం! అయినా ఇదంతా మీకెందుకు? మీపాలవాణ్ని కొరతవేయలేదు లెండి!సంసారంనడవాలంటే, మోసపోకుండా వుండాలంటే ఇలాగే వ్యవహరించాలి. మీకు మనుషుల సంగతి తెలీదు! కలలు కనమంటే కంటారు!"

గుమ్మం దాటుతున్న అర్ధాంగిని విడ్డూరంగా చూస్తూ, మంచందిగాను ...

★ ★ ★

"ఆ (.. లెక్కకేంగానీ, అన్నీ వున్నాయిలే. ఏంటి, గుడ్డలుతకడం ఇలాగేనా? నీళ్ళల్లో ముంచి, నీలిరంగులో పిండి, ఆరేసుకొచ్చావా? మురికి పోవాలి. కనపడకుండా బ్లూ కోటింగ్ ఇస్తే లాభం లేదు!" సువర్ణిక కంఠం గదిలోకి దూసు కొస్తోంది.

"అదేంటమ్మగారూ, ఉతక్కుండానే ఇలా తెల్లగా అవుతాయా గుడ్డలు? భలే వారే!" చాకలిపిల్ల చిన్నగా నవ్వింది.

"ఆ ఉతికారు! వీటిమీద చూడు, మురికి చారలు అలాగేవున్నాయ్. ఇస్త్రీ చేయడం ఇట్లాగేనా? మీ అయ్యకి చెప్పు ఈ తెల్లగుడ్డలు .. అసలు .. అయ్యగారు వేసుకోరు!"

సువర్ణిక కుడిపైట వేసుకున్న చాకలిదానిలా గదిలోకి వస్తూ అవుపిస్తోంది .. అద్దంలోంచి. తల దువ్వుకోడం ముగించి, పక్కకి తిరిగాను. ఇస్త్రీ గుడ్డల దొంతరని జాగర్తగా టేబుల్ మీద పెట్టి నావైపు నవ్వుతూ చూసింది.

"ఏమిటలా గుడ్లు పెళ్ళగించి చూస్తున్నారు?"

"అద్దంలో ఇందాకా కుడిపైటతో అందంగా ... చాక ... ఐ మీన్ .. అవుపించావ్ .." కోపం తెప్పించే పోలిక దేనికని సర్దుకుంటూ అన్నాను.

"థాంక్స్. ప్రతిబింబంలోనైనా అందంగా అవుపించానని ఒప్పుకున్నారు! తెమలండి! టిఫిన్. కూతురితో ముద్దులూ .. బైమై పోయింది!" గుమ్మం వైపు తిరుగుతూ అంది.

వైట్ షర్ట్ అందుకున్నాను.

"సువ్వీ ... "

ఆగి, కొరకొరా చూసింది.

"గుడ్డలు బాగానే ఉతికారు .. చూడు

నూతనయవ్వనంపొందండి! సంతానవంతులుకండి
చర్మవ్యాధులు నుండి విముక్తులుకండి!

హస్త ప్రయోగము వలన కలిగిన నరముల బలహీనత, అంగము చిన్నదగుట, అవసర కాలమందు అసంతృప్తి, దాంపత్య సుఖం లేక పోవుట, సంతానము లేకపోవుట, ఉబ్బసం, సొరియాసిన్ పొడలు, దురద, తెలుపు (బొల్లి), నలుపు, ఎరుపు మచ్చలు, రసిష్కుండ్లు, సుఖసంబంధమైనవ్యాధులు,స్ఫులా, మూలశంకలు, స్త్రీలకుసుమ వ్యాధులు, బ్లడ్‌ప్రెషర్, పక్షవాతము, మేహపొడలు, సమస్త దీర్ఘ వ్యాధులకు, చర్మవ్యాధులకు ఆయుర్వేద చికిత్స, పోస్టు ద్వారాకూడ చికిత్స కలదు.

ప్రతినెల క్యాంపులు :–

ప్రతినెల క్యాంపులు:

రాజమండ్రి: 1,16 తేదీలలో "అశోకాలాడ్జి", కోటగుమ్మంవద్ద,
కాకినాడ : 2,17 తేదీలలో "వీనస్ A.C.లాడ్జి", కల్పనాటాకీస్‌ఎదురు
భీమవరం: 3,18 తేదీలలో "షణ్ముఖలాడ్జి"
ఒంగోలు: 9 వ తేదీ "హోటల్ పూర్ణిమ" A.C., బస్టాండ్ దగ్గర.
ఖమ్మం : 25 వ తేదీ "హోటల్ కిన్నెర" A.C., బస్‌స్టాండ్‌దగ్గర.

Note: ప్రతికేంద్రంలో ఉ॥10-00 గం॥ నుండి రాత్రి 10-00 గం॥ వరకు. పైతేదీలు మినహా మిగిలిన దినములలో డాక్టరుగారు గుడివాడలోని క్లినిక్‌లో వుంటారు.

డా॥ డి. మార్కండేయులు
ఆయుర్వేదభిషక్, సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్
పార్కురోడ్, గుడివాడ-521301 ✱ ఫోన్స్:2522 & 2540.

SHAH.

విడుదలైంది!

ఆంధ్రదేశమంతటా
అనూహ్య సంచలనాన్ని
సృష్టిస్తోన్న
ఈదశాబ్దపు ఏకైక నవల!

శీతవాహిని
నిశ్శబ్ద యుద్ధం

(2వ భాగం) రూ.30/-

చదివారా? అంగారతల్పం తప్పక చదవండి!

శ్రీవంశీకృష్ణ పబ్లికేషన్స్
గాంధీనగర్, విజయవాడ-3



సాంకేతిక వివరాలు: పెంటక్స్ కె.100
ఎ.ఎస్.ఎ. 100
షట్టర్ స్పీడ్. 125
డయాఫ్రమ్: 4

ఫొటోగ్రాఫర్ : శాకా శ్రీనివాసరావు

చాక్కా తళతళ ..."

"చాక్కా తళతళ లాడితేనే, అయ్య గారు కళకళ! కానివ్వండి!"

"బాగా ఉతకలేదని ఆ పిల్లని ఉతికేశావ్, ఇందాకా!"

"అబ్బబ్బ! ఈ మధ్య నస ఎక్కువై పోతోంది. ప్రతీ దానికీ వస్తారు ..."

"అది కాదోయ్ ..."

"మెచ్చుకోవాలంటారు? మిమ్మల్ని మెచ్చుకుంటూనే వున్నాగా? అవతలివాళ్ళ గురించి మీ కెందుకూ బాధ?"

"అదికాదు ... నేను చెప్పేది ..."

"మెచ్చుకుని ప్రోత్సహించమంటారు. నాకు తెలుసు. డేల్‌కార్నీ చిట్కాలు నేనూ చదివాను. అవి ఈ దేశం మనుషుల మీద పని చేయవు! ఇంత చెప్తున్నారు. మీ ఆఫీసరు మిమ్మల్ని,మీకార్యదక్షతని, మీ చాకిరీని మెచ్చుకుంటున్నాడా?" కాటుక కళ్లతో ప్రశ్నల్ని బాణాల్ని రువ్వుతూ చూస్తోంది సువర్ణిక.

ఆమె. ప్రశ్నకి సమాధానం కోసం ఆఫీసు సీన్లని తిరగదోడటం ప్రారంభించాను. ఆ ప్రయత్నాన్ని ప్రారంభంలోనే ఆపేస్తూ అర్ధాంగి నిష్క్రమించింది.

* * *

"ఇవి పాలా, తెల్లనీళ్ళా"

"ఇదేనాగుడ్డలుతకడం? ఇస్త్రీయా"

"పూలు కట్టడం ఇట్లాగా? రెండంగుళాలకి ఒక మొగ్గ! రేపట్నుంచీ నువ్వొద్దులే తల్లీ. పచ్చదారానికి డబ్బులెక్కడపోస్తాం .. ఆయన బజార్లో తెస్తారు."

"రాజీ... పాత్రలుచక్కగా శుభ్రం చేయక పోతే మీ అమ్మకి చెప్పి పనిమానిపించేస్తా!"

పాలవాణ్ణి పెరుగులా చిలికేస్తున్న శ్రీమతి కంఠం మేలుకొలుపుతో, లేచిన నాచెవుల్లో పాలవాణ్ని, పూలపిల్లనీ, చాకలినీ 'ప్రోత్సహిస్తూ' ఆమె రువ్వే డైలాగులు గింగురుమంటున్నాయి.

"మిమ్మల్ని మెచ్చుకుంటూనే వున్నాగా!" ... కళ్లు మూసుకున్నాను. సువర్ణిక నన్ను మెచ్చుకుంటూ వుంటుందా?

'...వంకాయలు ఇలాగేనా సెలెక్ట్ చేయటం? చిన్నవిగా, మెత్తగా వుండేవాట్ని ఏరాలి. వంకాయల్ని చూడాలి; కూరలమ్మే అమ్మిని కాదు!'

'... రంగు పర్లేదు. డిజైనూ బాగానే వుంది. దేవతా వస్త్రంలా వుంటే చాలదు; మన్నిక? చిన్న ముండ అస్తమానూ తడిపేస్తూ వుంటుంది. చిన్న పిల్లలకి కాస్త దళసరిగానే వుండాలి. అయినా,తిన్నగా ఇంటికొస్తే, నేనూ వచ్చేదాన్నిగా?'

... మహాప్రభో, ఇది బెడ్‌షీటా? రగ్గా? బెడ్‌షీట్స్ పల్చగా వుండాలని తెలీదా?' తల విదిలించి ఫ్లాష్‌బాక్స్‌ని తరిమేశాను.

'మనుషుల సంగతి మీకుతెలీదు!' సువర్ణిక మాట చెవిలో గింగురుమంది. నిజమేనా? నిజమేనేమో! సువర్ణిక ఎంత విమర్శించినా, బెదిరించినా, పాలవాడు పాలుపోస్తూనే వున్నాడు. చాకలిపిల్ల చలవచేస్తూనే వుంది. పూలపిల్లా, పనిపిల్లా కూడా చివరికి ...

చివరికి .. నేను కూడా! ఆకూరలూ, చీరలూ అన్నీ నువ్వే తెచ్చుకో!' అని నేను తిరగబడలేదు. విమర్శని లెక్కచేయకుండా పాలవాడూ, పూలపిల్లా వగైరా వ్యక్తులలాగే నేనూ పనిచేసుకుపోతున్నాను. గిరాకీలు వదులుకోడం ఇష్టంలేక వాళ్ళు .. బెదిరింపుల్నీ, విమర్శల్నీ తట్టుకుంటున్నారల్లేవుంది. నేను ...?

సువర్ణిక అనాలిసిస్ నిజమేనా? ఈ మనుషులు ఇంతేనా?

తలుపు చప్పుడు. కళ్ళు తెరిచాను. కాఫీ లోటాల్తో శ్రీమతి. ఎప్పుడూ నాతోబాటే కాఫీ తాగుతుంది సువర్ణిక.

లోటాల్ని టీపాయ్ మీదపెట్టి పైకి లేవబోతున్న నామీదికి అడ్డంగా వొంగింది. నిన్న సాయంత్రం తెచ్చిన కదిరిమల్లెలు - రాత్రి నలిగిపోగా మిగిలినవి - ఆమె తలలో నవ్వుతున్నాయి. పొడుగాటి జడ, మల్లెపందిరిమీంచీకిందికి వేళ్ళాడుతున్న నల్లత్రాచులా నా ఛాతీమీదికి జారింది.

చేతుల్ని అతి ప్రయత్నం మీద అదుపులో పెట్టుకుంటూ, చూపుల్ని పక్కకి తిప్పాను. నామీద అడ్డంగా వొంగిన సువర్ణిక చీరకొంగుతో ఉత్పల నుదుర్ని అద్దుతోంది. కొంగులోపల దాక్కున్న చూపుడువేలితో పాప బుగ్గమీదికి జారి, ముత్యంలా తయారైన చెంగుని సున్నితంగా అద్ది పైకి లేవబోయింది.

నల్లత్రాచు జడని వొడుపుగా పట్టుకున్నాను. సువర్ణిక నిటారుగా నించునే అవకాశంలేక కొద్దిగా వంగింది.

"అబ్బబ్బ .. కాఫీ చల్లారి పోతుంది. వదలండి! పాచిమొహంతో సరసాలు!" కాడల్లాంటి వేళ్లు సున్నితంగా నా వేళ్ళని వదులు చేశాయి. జడని ఎందుకో ఆమె వెనక్కి రువ్వుకోలేదు. ఇందాకా పందిరి మీంచీ వేళ్ళాడిన నల్లత్రాచు ఇప్పుడు రెండు పుట్టల మధ్యకి జరిగింది.

మెల్లిగా కూచున్నాను. నా చూపులు ఆమెని కనిపించని పగ్గాల్లా కట్టేశాయని నాకు తెలుసు!

"ఏంటోయ్ .. చీర ఇలా కట్టుకున్నావ్?" కళ్లని పైకి, ఆమె మొహంలోకి ఎత్తకుండా అన్నాను.

"ఏం?" ఆ కంఠంలో అనుమానం.

"అసలు చీరకట్టు ఇలాగేనా?" ఈ సారి తలెత్తి చిరునవ్వుతో ఆ కాటుక కళ్ళల్లోకి చూశాను.

సువర్ణిక చూపుల్ని కిందికి దించి, అప్రయత్నంగా రెండు చేతుల్తో కుచ్చెళ్లు సర్దుకుంది. "బాగానే కట్టుకున్నానే ..."

కుడిచేతిని ముందుకు చాచాను. నాలుగువేళ్ళనీ ఆమె పొట్టకి, చీరకీ మధ్య ఇరికించాను. చీరని చిన్నగా, సున్నితంగా, కొంచెంకిందికిలాగాను. నా ఉద్దేశం చిటికెలో సువర్ణికలోని ఆడదానికి అర్ధమై పోయింది.

"ఛీ! సిగ్గులేకపోతే సరి!"

"అందం పూర్తిగా దాక్కోనూ కూడదు;పూర్తిగాబట్ట-బయలూ కాకూడదు! ఊరీ ఊరని ఊరగాయలా, పేరీ పేరని పెరుగులా,ఎదిగీ ఎదగని ఆడపిల్లలా .. అందం కనిపించీ, కనిపించకుండా - ఉండాలోయ్!" నవ్వుతూ అన్నాను.

"ఏం? రోడ్లో ఎవత్తెని చూశారు? పైత్యంకొత్తరకంగా తలకెక్కుతోందే!" నవ్వుతూ అంది."చూపులు మారిపోతున్నాయే!"



"ఏరా పొదుపు మీద వ్యాసం రాయమంటే రాయలేదేంరా?" టీచర్ భరద్వాజ్ నడిగాడు.
"వ్రాద్దాం అనుకొన్నానండి.కాని బలపం అరిగిపోతుందని వ్రాయలేదు" తెలివిగా చెప్పాడు.
-పద్మశ్రీ

నవ్వుతూ పక్కకి తిరిగి కాఫీలు అందుకుంది. నేనూ అందుకున్నా. ఎదురుగా కూచోని, చిలిపికళ్ళతో చూస్తూ కాఫీ చప్పరించసాగింది. గుటక వేసి, లోటాను రెండు అరచేతుల మధ్యా బిగించాను.

"జాకెట్టు' కూడా. ఆ వీనెక్ మానేయ్ . లోనెక్ ... పొట్టి జాకెట్టు .. ఏంటో ఉన్న అందాన్ని .. కనుచాటు చేస్తున్నావ్!"

"కలిగన్నారా? పలవరిస్తున్నారు!" నాలోటా కోసం ఆగకుండా పైకిలేచి, గుమ్మం వైపు తిరిగింది. ఆమె కుడిచెయ్యి కదిలింది వాలుజడ మన్మధుడి కొరడాలా చివాల్న ఆమె వెనక్కి దూకింది. గుమ్మం వైపు కదుల్తున్న నాభార్యని గర్వంగా చూశాను. ఆమె అడుగులేస్తూంటే, అక్కడా ఇక్కడా దాక్కున్న అందం మోతాదు మించకుండా నాలికిపోతోంది. -

తేరుకుని, నిట్టూర్చాను. నాబాధ ఆమెకి అర్థమయ్యిందా? ఆలోచిస్తూ పైకిలేచాను. వెనక్కి తిరిగి పాపవైపు చూశాను. నా బాధ పూర్తిగా తనకి అర్ధమై పోయిందన్నట్లు నిద్రలోనే నవ్వుకుంటోంది ఉత్పల ...

★ ★ ★

"గోపాలం గారూ ... దయచేయండి. తమకి ఇష్టమైన బంగాళాదుంపలు ... దనియాల మసాలా ...! డైనింగ్ రూమ్‌లోంచీ కంచుకంఠం నన్ను హెచ్చరించింది.

శ్రీమతి ఇవాళ ఉత్సాహంతో ఉక్కిరిబిక్కిరవుతోందని చిలిపిగా ఆమె పిలిచిన నాపేరు చెప్తోంది. 'ఆది వారం అనుబంధాన్ని' గిరాటేసి లేచాను.

ఆదివారం స్పెషల్ డైనింగ్ టేబుల్ మీద అంతా సర్దుతోంది.

"కిందే పెట్టేయ్, ప్రేయసీ. పక్క పక్కనే పద్మాసనాలేసుక్కూచుని రెండేళ్ళు దాటింది!" ఆమె వెనకే నిలబడి అన్నాను.

సువర్ణిక తల నావేపు తిరిగింది. జడ చివాల్న కదిలింది. "పెళ్లప్పుడా?" కాటుక కళ్ళు నవ్వుతున్నాయి.

"తెలికన్నుల నీ తేటలే కదవే - వెలయగ విభునకు వెన్నెలలూ ..." మెల్లిగా అందుకున్నాను. నేతిగిన్నె కిందపెడ్తూ తలెత్తి చిలిపిగా చూసింది.

"అక్కడికి ఆపేయండి. తరవాతి లైనుకి ఇప్పుడు సమయం కాదు!" పాట పూర్తిగా తెలిసిన సువర్ణిక నవ్వింది. పక్కన కూచుంది.కంచంలోఅన్నం, బంగాళాదుంపల కూర, నెయ్యి ధారాళంగా.

"కానివ్వండి!"

ఎడంచేతిని ఆమె భుజం చుట్టూ పోనిచ్చాను. పాట మరిచిపోయి, సాలోచనగా కూరా అన్నం కొద్దిగా నోట్లో దోపుకున్నాను.

"అబ్బ!" అన్నాను ముద్దగా. ఎడం చెయ్యి ఆమె భుజం మీంచీ జారిపోయింది.

"ఏం?"అష్టవంకర్లు తిరిగిన నామొహంలోకి చూస్తూ అడిగింది.

"ఇలాగేనా బంగాళాదుంపల కూర చేయడం?" ముద్దగా తయారైన అన్నాన్ని నోట్లోంచీ తీసి కింద పడేస్తూ అడిగాను.

" ఏం? ఉప్పా? కారమా?" ఆత్రుత.

ఆమె మూడ్‌ని సర్వనాశనం చేయబోతున్నందుకు లోపల్లోపలే

విచారిస్తూ అన్నాను- "వంట ఇట్లాగే అఘోరిస్తూ వుంటే వంటమనిషిని ఏర్పాటు చేసేస్తాను!"

"ఇంతకీ ఆకూరకి ఏమిటయ్యిందో చెప్పరేం?" కసిరింది.

"ఏమిటవుతుంది? ఉప్పే, మామూలేగా!'

"ఎక్కువా? తక్కువా? తిన్నగా చెప్పరేం!"

"ఎక్కువే. మామూలేగా? ... 'ఈ మధ్య ... " కంచంలో కెలుకుతూ అన్నాను.

మాట్లాడకుండా కొంచెం కూర రుచి చూసింది.ఆశ్చర్యంగా, అనుమానంగా నావేపు చూసింది.తటాలుననాకంచంలోంచీ కొంచెం కూర అందుకుంది. చప్పరించింది. రెప్పల కిందినుంచీ చూశాను.

"కొత్తగా ఆఫీసుకి టైపిస్టెవతో అఘోరించిందన్నారు. దాని లంచ్ బాక్స్‌లో భాగం పంచుకుంటున్నారా?" ఉపోద్ఘాతం లేదు ...

"ఏం లేదు .. ఈ మధ్య తమరి రుచులు మారుతున్నాయి. మొన్న వంకాయ కూరలో కారం మండిందన్నారు. ఆమొన్న చారులో ఉప్పన్నారు. పోయిన వారం ఏడురోజులూ, పద్నాలుగు పూటలూ ఏవో వంకలు పెడ్తూనే తిన్నారు! నిన్న ..."

"రుచికరంగా లేకపోయినా, లొట్టలు వేయాలంటావా?" గద్దించాను.

"అక్కర్లేదు. మీరు తిన్నంత ఉప్పూ, మీరు తిన్నంతే కారం నేనూ తింటాను. మరి నా నాలిక్కి అన్నీ .. ఇన్నాళ్ళూ .. బాగానే వున్నాయే! " ఎగతాళి.

"నీ వంట నీ నోటికి అమృతంలాగే వుంటుంది!"

సువర్ణిక నిదానించి నా మొహంలోకే చూసింది. "ఈ మధ్య అదోలా తయారయ్యారు .. పోనీండి .. ఇప్పుడు నిజం చెప్పండి, కూర బాగాలేదా? ... నామీదా .. ఉత్పలమీదా ఒట్టు ... నిజం చెప్పండి!"

చిక్కే. చిక్కేశాను ... చిన్నగా నవ్వేశాను. "సువ్వీ ... నిజంగా ... నిజంగా .. అద్భుతంగా వుంది!"

రెప్పపాటు మరిచిపోయిన సువర్ణిక నోరు తెరిచింది. తన పేరుని నేను దారుణంగా పొట్టిచేసిన విషయాన్ని గుర్తించనే లేదు. "అయితే .. ఎందుకు బాగాలేదన్నారు?"

గుటక మింగి చిరునవ్వి నవ్వాను.

"చెప్పండి, నిజం! ఈ సారీ ఆ వొట్టే!"

"ఊరికే ... మరేమో ..."

"ఊరికే ..? ఇన్నాళ్ళూ కూడా లోపల్లోపలే ఏడ్చేలా విమర్శించారు. అదీ ఊరికేనా?"

తలాడించాను. కాటుకకళ్ళల్లో ఎర్ర జీర సాగుతోంది మెల్లిగా. ఆగ్రహం ఆడదానికి అందాన్ని పూసే సంగతి నిజమే!

"వంట బాగుందని ... బాగున్న వంటని బాగుందని నోరారా అనడానికి బదులు .. ఇలా ..."

"అదికాదు సువ్వీ ..." అడ్డుతగిలాను ప్రతీరోజూ, ప్రతిపూటా, ప్రతిముద్దకీ మెచ్చుకోవాలనే అనిపిస్తోంది ..కానీ ..."

'కానీ?" ఉరుముతూ దబాయించింది.

"కానీ ... మెచ్చుకుంటే .. తరవాత్తరవాత వంట బాగా చేయవేమో .. అని. అదే ... నా ఉద్దేశం ... "

"అంటే?" కనుబొమల్ని కొత్తరకం ప్రశ్నార్థకంగా ముడేస్తూ కసిరింది.

"అదే డేల్‌కార్నీ చిట్కాలు .. మన దేశం మనుషుల మీద .. పంచేయవుగా .. అందుకని .... " ఆపేశాను.

సువర్ణిక కళ్ళు కంచంలోకి చూస్తున్నాయి. నాకళ్ళూ నా కంచంలోకి చూశాయి.తృప్తికరంగాతినడంప్రారంభించాను. ఎడం చేతిని ఆమె భుజం మీదుగా అల్లాను. సువర్ణిక మాట్లాడలేదు. ఏకాగ్రతతో తిన సాగింది ... మెల్లగా ....

పావుగంట తర్వాత, సిగరెట్ పీకని యాష్‌ట్రేలో నొక్కుతూంటే సువర్ణిక గదిలోకి వచ్చింది. ఆమె మొహం మామూలుగా లేదు. ఏదో లోపించింది; ఏదో కొత్తగా వచ్చి చేరింది. ఎదురుగా కుర్చీలో కూచున్న ఆమెవేపు చూశాను. కళ్ళు నవ్వడం లేదు. పెదాలు నవ్వడం లేదు. గాయపరిచావా?

వాళ్లో పెట్టుకున్న పళ్ళెంలోంచీ తమలపాకులు తీసింది. మౌనంగా చిలకలు చుట్టింది. మౌనంగా అందించింది. అందుకున్నాను.నా కళ్ళల్లోకే చూస్తూ తమలపాకు చిలకని ఎర్రటి నోట్లో దోపుకుంది. మౌనం ఇద్దరి మధ్యా గోడలా పెరుగుతోంది. సారీ చెప్పాలనిపిస్తోంది. సువర్ణికను చూస్తూ నవ్వకుండా, మాట్లాడకుండా వుండడం కష్టంగా వుంది. నవ్వితే .. పోనీ ... సారీ చెప్పేస్తే ... చెప్పబోతూ తలెత్తి ఆమె కళ్ళలోకి చూశాను.

కళ్లు నవ్వుతున్నాయి!

సువర్ణిక పక్కున నవ్వింది. నేనూ నవ్వాను. ఆ నవ్వులో కోటి సారీలున్నాయి.

"బొడ్డు కిందికి చీరకట్టూ, లోనెక్ జాకెట్టూ.. అన్నీ .. అందుకేనా?" నవ్వుతూ అడిగింది.

"ఉత్పల గౌనూ, రగ్గులాంటి బెడ్ షీటూ, వంకాయలూ, ఇంకా ఎన్నో, ఏవో అవన్నీ అందుకేగా?" నవ్వుతూ ఎదురుప్రశ్న వేశాను.

జవాబుగా కుర్చీలో వెనక్కి వాలి, తలపైకెత్తి నోరారా నవ్వింది సువర్ణిక. ఆ నవ్వు ఆశాభోస్లే కంఠాన్ని వెక్కిరించింది. ....

మామూలుగానే, ఉలిక్కిపడి మేలుకున్నాను.

"ఇవాళ పాలు చక్కగా, చిక్కగా వున్నాయి గవరయ్యా!" శ్రీమతి కంఠం. గవరయ్య వెంటనే మాట్లాడలేదు. ఆశ్చర్యం నుంచీ కోలుకోవాలిగా! నవ్వుకుంటూ ఉత్పల వైపు తిరిగాను. ఉత్పల కూడా నాకుతోడుగా నవ్వుతోంది ... ●